ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 17
సంచిక : 112
పేజీలు : 3

శనివారం, జనవరి 10, 2026

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ



## జిన్నింగ్ మిల్లులో అగ్నిప్రమాదం

- పలు అనుమానాలకు తావిస్తున్న ఘటన
- కాలింది కొండంత, అధికారులు చెప్పేది గోరంత.!
- విచారణ జరిపితే వాస్తవాలు వెలుగులోకి వస్తాయనే అభిప్రాయం.

**టీ మీడియా,జనవరి09, సింగరేణి (కారేపల్లి):**ఖమ్మం జిల్లా కారేపల్లి మండల అప్పయ్యగూడెం గ్రామంలో ఉన్న శ్రీ లక్ష్మ ప్రియ కోటెక్స్ జిన్నింగ్ మిల్లులో శుక్రవారం అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. జిన్నింగ్ మిషన్ల వద్ద మంటలు చెలరేగడంతో అప్రమత్తమైన సిబ్బంది అగ్నిమాపక శాఖకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చారు.ఈ ప్రమాదంలో సీసీఐకి చెందిన కొంత పత్తి కాలిపోయినట్లు సమాచారం. మిల్లులో ఉన్న పలు జిన్నింగ్ మిషన్లకు మంటలు అంటుకున్నప్పటికీ, పెద్ద ఎత్తున ప్రాణ నష్టం జరగకపోవడం ఊరట కలిగించే అంశంగా అధికారులు పేర్కొన్నారు.

**బహిరంగంగా వ్యక్తమవుతున్న అనుమానాలు**



ప్రమాదం జిన్నింగ్ మిషన్ల వద్దే జరగడం, ఒకేసారి పలు మిషన్లకు మంటలు అంటుకోవడంతో ప్రమాద కారణాలపై స్థానికంగా చర్చ జరుగుతోంది. ఇది యాదృచ్ఛికంగా జరిగిందా? లేక ఇతర కారణాలేమైనా ఉన్నాయా? అనే అంశాలపై బహిరంగంగా అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

**సీసీఐ కొనుగోళ్లపై గతంలోనూ చర్చ**

ఈ జిన్నింగ్ మిల్లులో ప్రభుత్వ ఆధ్వర్యంలో సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రం కొనసాగుతోంది. కొనుగోళ్ల ప్రారంభం నుంచే పత్తి నాణ్యత, పాసింగ్ విధానం, రైతులకు ఎదురవుతున్న ఇబ్బందులపై న్యూస్ పేపర్లలో పలుమార్లు వెలుగులోకి వచ్చాయి. ఈ నేపథ్యంలో తాజాగా జరిగిన అగ్నిప్రమాదం మరిన్ని ప్రశ్నలకు దారి తీస్తోందన్న అభిప్రాయం మండల ప్రజల్లో వినిపిస్తోంది.



అగ్ని ప్రమాదంపై సీసీఐ సీనియర్ కమర్షియల్ ఆఫీసర్ గురు రాజ్ కులకర్ణి వివరణ కోరగా అగ్నిప్రమాదం జరిగిన

మిగతా 3లో

## అభివృద్ధి భవిష్యత్ తరాలకు మంచిది

- క్లీన్ అండ్ గ్రీన్ గా ఉండాలి అనుకునే వారినే గెలిపించుకోవాలి
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**టి మీడియా,జనవరి 8,మధిర:**
కాంగ్రెస్ పార్టీ చేసిన పనులు చెప్పుకుంటూ పోతే ఈ దేశంలో ఇంకో పార్టీ పుట్టేదే కాదు, మరో పార్టీకి భవిష్యత్తు ఉండేది కాదు అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శుక్రవారం ఆయన మధిర మున్సిపాలిటీ పరిధిలోని మడుపల్లి లో కాంగ్రెస్ కీలక నేతలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ ఇతర పార్టీలు రెండు మూడు దశాబ్దాల క్రితం చేసిన ఐదు లక్షల పనిని మైకు దొరికిన ప్రతిసారి చెప్పుకుంటూ పోతారు, కానీ కాంగ్రెస్ శ్రేణులు ప్రచారంలో వెనుకంజలో ఉండటం మూలంగా ఇబ్బంది ఏర్పడుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. మధిర మున్సిపాలిటీ గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా మధిర నగరానికి వచ్చిన రేషన్ కార్డులు, సన్న బియ్యం, ఆరోగ్యశ్రీ, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, మహిళలకు ఉచితంగా ఆర్టీసీ బస్సు ప్రయాణం వంటి పథకాలను ప్రతి నాయకుడు రోజు పదిమందికి వివరిస్తే చాలని సూచించారు.



మధిర పట్టణం అభివృద్ధి చెందాలి క్లీన్ అండ్ గ్రీన్ గా ఉంటేనే భవిష్యత్తు తరాలు బాగుపడతాయని ఆలోచించే వ్యక్తులను గెలిపించుకోవాలని డిప్యూటీ సీఎం పిలుపునిచ్చారు. మధిర పట్టణానికి కాంగ్రెస్ చేయని పని అంటూ లేదు అన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, అండర్ గ్రౌండ్ విద్యుత్తు, చెరువులను టూరిజం పార్కులుగా తీర్చిదిద్దడం, డిగ్రీ, ఇంటర్, హై స్కూల్ విద్యాసంస్థలకు సొంత భవనాలు, అగ్రికల్చర్ పాలిటెక్నిక్, జనరల్ పాలిటెక్నిక్, ఐటిఐ ని అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ గా మార్చడం, బస్టాండ్, ట్రెజరీ, బ్యాంకులను తీసుకురావడం వంటి గొప్ప పనులు చేసాం ఇవి మున్సిపాలిటీలోని ఓటర్లకు వివరించాల్సిన అవసరం ఉందని డిప్యూటీ సీఎం తెలిపారు.

ఒక మంచి ఇల్లు కట్టాలి అనుకున్నప్పుడు మొదట సిమెంటు, కంకర, ఇటుకలు ఎక్కడపడితే అక్కడ ఉంటాయి చిందరవందరగా కనిపిస్తుంది కానీ ఇల్లు పూర్తయిన తర్వాత అందంగా కనిపిస్తుంది అదే తరహాలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రస్తుతం జరుగుతున్నాయి అది పూర్తయితే నగరం సుందరంగా మారుతుందని తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తయిన చోట మట్టిని పూడ్చాలని అధికారులకు ఆదేశించినట్లు తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తయిన తర్వాత మధిర నగరం మొత్తంగా కొత్త సిసి రోడ్ల నిర్మాణం జరుగుతుందని వివరించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ద్వారా టాయిలెట్లలోని మురుగునీరు బయటకు వెళ్తుంది,

మిగతా 3లో



## క్యూలైన్లలో ఫ్యాన్లు - నిమిషాల్లోనే దర్శనం

- లైన్లలో వేచి ఉండే భక్తులకు ఫ్యాన్లు
- 20 నిమిషాల వ్యవధిలోనే దర్శనం

**టి మీడియా, జనవరి9, ములుగు బ్యూరో:** మేడారం ఖ్యాతి ఖండాంతరాలు దాటుతోంది. సమ్మక్క, సారలమ్మను దర్శించుకునేందుకు ఇక్కడికి వచ్చే భక్తుల సంఖ్య ప్రతి ఏటా పెరుగుతూ వస్తోంది. అయితే మన రాష్ట్రం నుంచే కాకుండా దేశ విదేశాల నుంచి భక్తులు రావడంతో దానికి అనుగుణంగానే ఆలయాన్ని అభివృద్ధి చేయాలని ప్రభుత్వం భావించింది. దీనికోసం భక్తుల కోసం సౌకర్యాలు కల్పించేందుకు దీర్ఘకాలిక ప్రణాళికలు రూపొందించింది.వన దేవత సమ్మక్క, సారలమ్మ మహా జాతరలో భక్తుల కోసం ప్రభుత్వం అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేస్తోంది. దేవతల దర్శనం పూర్తయిన భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు ఈసారి క్యూలైన్?ల నిర్మాణం వినూత్నంగా చేపడుతున్నారు. పది నుంచి ఇరవై నిమిషాల వ్యవధిలోనే దర్శనం జరిగేలా రూ.3 కోట్లతో జరుగుతున్న క్యూలైన్ల నిర్మాణంపై ప్రత్యేక కథనం.



**తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో**

ఇంత వరకు జాతర గద్దెల ప్రాంగణానికి కుడి, ఎడమ, వెనక వైపు క్యూలైన్లు ఉండేవి. కాగా ఈసారి కుడి వైపున్న వరుసలను తొలగించి స్మృతివనం నిర్మిస్తున్నారు. ఎడమ వైపు ఉన్న వాటన్నింటిని తొలగించారు. మొత్తం ఐదు వరుసలను నిర్మిస్తున్నారు. ఈ వరుసల్లో ప్రవేశించిన భక్తులు సమారు 750 మీటర్లు నడిచి, గద్దె ప్రాంగణానికి చేరుకుంటారు. మధ్య వరుసను పోలీసులు, వాలంటీర్ల కోసం వినియోగిస్తారు. దానికి కుడి వైపు ఉన్న రెండు, ఎడమ వైపు ఉన్న రెండు వరుసల్లో మాత్రమే భక్తులను అనుమతిస్తారు.

వీటిపై నీడ కోసం తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో షెడ్లు నిర్మిస్తున్నారు. లైన్లలో వేచి ఉండే భక్తులు ఒత్తిడికి గురి కాకుండా ఉండేందుకు ఫ్యాన్లు, తాగునీటి సౌకర్యం కూడా కల్పిస్తున్నారు. గతంలో భక్తులు ఒక వరుస నుంచి మరో వరుసలోకి వెళ్లేందుకు ఇనుప బొంగుల మధ్య కొంతం స్థలం ఉండేది. ఈసారి అలాంటి అవకాశం లేకుండా ఏర్పాట్లు చేశారు.

**వీఐపీల కోసం ప్రత్యేకంగా**

దేశంలోని వివిధ రాష్ట్రాలు, ప్రాంతాల గవర్నలు, ముఖ్యమంత్రులు, కేంద్రమంత్రులతో పాటు రాష్ట్రానికి చెందిన వేలాది మంది ప్రముఖులు దేవతలను దర్శించుకొనేందుకు మహా జాతరకు వస్తుంటారు. వీరందరికీ వీఐపీ దర్శనం అందేలా చేయడం అధికారులకు సవాల్?గా మారుతోంది. గతంలో వీఐపీల కోసం ప్రత్యేకంగా ఒక వరుస ఉండగా, పైరవీల కారణంగా తొలగించారు. ఈసారి మాత్రం

మిగతా 3లో



## రిజర్వ్ ఫారెస్ట్‌లో ఇసుక దందా

### నంబర్ ప్లేట్ లేని ట్రాక్టర్ సీజ్

**టి మీడియా,జనవరి 8,రామవరం :** అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లపై రామవరం రేంజ్ ఫారెస్ట్ అధికారులు ఉక్కుపాదం మోపారు. పెనగడప ఫారెస్ట్ డీఆర్ఓ పిల్లి సలూజ శుక్రవారం తెల్లవారుజామున సుమారు 3 గంటల సమయంలో రేంజ్ పరిధిలోని ములుగుగూడెం వద్ద రిజర్వ్ ఫారెస్ట్ వాగులో నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న నంబఅబశ్రీశ్రీర్ ప్లేట్‌లేని ఓ ట్రాక్టర్‌ను పట్టుకున్నారు. అక్రమ రవాణాకు పాల్పడుతున్న ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకుని రామవరం రేంజ్ కార్యాలయానికి తరలించినట్లు ఆమె తెలిపారు. కేసు నమోదు చేసి తదుపరి చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లఅబశ్రీశ్రీడించారు. అక్రఅబశ్రీశ్రీమ ఇసుక రఅబశ్రీశ్రీవాణాపై రెవెన్యూ, పోలీస్, రఅబశ్రీశ్రీవాణా శాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



## మెంటెం రామారావు కు మాజీ ఎంపీ నామ పరామర్శ

**టి మీడియా,జనవరి 8,ఖమ్మం :** రఘునాథపాలెం మండలం, చింతగుర్తి గ్రామం మాజీ సర్పంచ్, దిశా కమిటీ మాజీ సభ్యుడు మెంటెం రామారావు మాతృమూర్తి శకుంతల గురువారం సాయంత్రం మృతి చెందారు. ఇట్టి విషయం తెలిసిన బీఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు రామారావు ను ఫోన్ లో పరామర్శించి తన ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని వారి మాతృ మూర్తి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థించారు.




## చదరంగం లో స్మార్ట్ కిడ్జ్ విద్యార్థిని ప్రతిభ

**టి మీడియా,జనవరి 8,ఖమ్మం :**రాష్ట్రస్థాయి చదరంగం పోటీలలో స్మార్ట్ కిడ్జ్ పాఠశాల విద్యార్థిని శన్విక కు మూడవ బహుమతి లభించింది ఖమ్మంలోని హరిత గార్డెన్స్ లో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీలలో శన్విక పలు రౌండ్లలో విశేష ప్రతిభ కనబరిచి తృతీయ బహుమతిని సొంతం చేసుకుంది. ఒకటవ తరగతి చదువుతున్న చిన్నారి శన్విక తొలిసారి రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొని చదరంగంలో అత్యంత ప్రతిభ కనబరిచి మూడవ స్థానంలో నిలవడం ప్రత్యేకతను సంతరించుకుంది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య శన్వికకు తృతీయ బహుమతిని అందించి అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ తమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల్లో దాగివున్న ప్రతిభను వెలికి తీసి ప్రోత్సహించడం వలన ఉన్నత స్థాయి పోటీలలో రాణించి బహుమతులు సాధించి పాఠశాల ఖ్యాతిని ఇనుమడింప చేస్తున్నారని తెలియజేశారు.

# హాల్ మార్క్ కు 15 మంది యస్.బి.ఐ.టి. విద్యార్థుల ఎంపిక





**టి మీడియా,జనవరి 9, ఖమ్మం:** భారతదేశం ప్రపంచ దేశాలకు మేధావులను అందించే కర్మాగారం అని యస్.బి.ఐ.టి. ప్రముఖ చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. ప్రముఖ అంతర్జాతీయ సంస్థ హాల్ మార్క్ శుక్రవారం తమ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన ఎంపిక పరీక్షలలో తమ విద్యార్థులు అసమాన ప్రతిభను కనబరచి 15 మంది మార్కెటింగ్ ఎక్జిక్యూటివ్ గా ఎంపికవ్వడం తమకు గర్వకారణమని కృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణ మాట్లాడుతూ అమెరికా కేంద్రంగా నిర్వహించబడుతూ మన ఖమ్మం ఐ.టి. హబ్ లో సేవలు అందిస్తు వివిధ విభాగాలలో నిష్ణాతులను అందిస్తున్న హాల్ మార్క్ సంస్థలో తమ విద్యార్థులు వారధిగా నిలవటం తమపై మరింత బాధ్యతను పెంచిందని వారు అభిప్రాయపడ్డారు. వివిధ దశలలో నిర్వహించిన ఎంపికల పరీక్షలలో మొదట గ్రూప్ డిస్కషన్లో 134 మంది ఎంపిక అవ్వగా, చివరి హెచ్.ఆర్. రౌండ్లో 15 మంది అర్హత సాధించారని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా? జి. ధాత్రి తెలిపారు. ఎంపికైన విద్యార్థులు 3 నెలల పాటు శిక్షణలో భాగంగా 2.20 లక్షల రూపాయలు అందుకుంటారని, తదనంతరం 3 లక్షల వరకు వార్షిక ఆధాయం పొందుతారని వారు తెలిపారు. ఎంపికైన వారిలో ఎం.బి.ఎ., ఎం.సి.ఎ, బి.టెక్ కు చెందిన వివిధ విభాగాల వారు ఉన్నారని వారు తెలిపారు. ఖమ్మం ఐ.టి. హబ్ లో గత కొన్ని సంవత్సరాలుగా నడపబడుతున్న హాల్ మార్క్ సంస్థ లో తమ కళాశాల విద్యార్థులు ఎంపిక అవ్వడం, హైదరాబాద్ కు పోటీగా ఎదుగుతున్న ఖమ్మం లో తమ కళాశాల విద్యార్థులు తమకంటూ ప్రత్యేక స్థానాన్ని ఏర్పరుచుకోవడం హర్షనీయమని కళాశాల ప్రిన్సిపల్ డా? జి. రాజ్ కుమార్ తెలిపారు. అంతర్జాతీయ సంస్థ అయిన హాల్ మార్క్ తమ కళాశాలను ఎంపిక చేయడం పట్ల హర్షం వ్యక్తం చేసారు. ఎంపికైన విద్యార్థులు ఎం ఎన్ సి సంస్థలకు దీటుగా సేవలను అందిస్తారని ఆశాభావం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో హాల్ మార్క్ సీనియర్ హెచ్.ఆర్. అల్లూరి ప్రశాంతి, డి. శ్రీనివాస్, కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా॥ ఎ.వి.వి. శివ ప్రసాద్, టి.పి.ఓ. యన్. సవిత, కోఆర్డినేటర్ డా? జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎక్స్‌లెంట్‌లో సంక్రాంతి సంబురాలు

### -ఆకట్టుకున్న విద్యార్థుల

### వస్త్రధారణ వేషధారణలు

**టి మీడియా, డిసెంబర్ 9,అశ్వాపురం:**ఎక్స్ లెంట్ లో సంక్రాంతి సంబురాలు అంబరాన్ని అంటాయి. సంప్రదాయ సంస్కృతి ప్రతిబింబించేలా వేడుకలు ఘనంగా నిర్వహించారు.పాఠశాల ప్రాంగణం పండుగ కళతో కళకళలాడింది.హరిదాసుల వేషధారణలో విద్యార్థులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.గంగిరెద్దు వేషాల్లో చిన్నారులు అలరించారు.సంప్రదాయ పాటలు, నృత్యాలతో సందడి నెలకొంది.సంక్రాంతి ప్రాముఖ్యతను వివరించే కార్యక్రమాలు నిర్వహించారు.గ్రామీణ సంస్కృతిని ప్రతిబింబించే ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.భోగి, సంక్రాంతి, కనుమ పండుగల విశిష్టతను వివరించారు.విద్యార్థుల ఉత్సాహం ప్రతి ఒక్కరినీ మంత్రముగ్ధులను చేసింది.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ లెనిన్ విజయ్ కుమార్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ విశిష్టతను గురించి వివరిస్తూ పెద్దల నుంచి సాంప్రదాయంగా వస్తున్న ఈ పండుగలను ప్రత్యేకంగా జరుపుకోవాలని,పూర్వ వైభవాలను తలపించేలా పండుగలను చేసుకో వాలని, రైతుల పంట దిగుబడులు వచ్చి వారి కుటుం బాలలో పండుగను ఆనందంగా గడుపుకునే సంవత్సరం అని అన్నారు.అనంతరం విద్యార్థినిలు వేసిన ముగ్గులను ఉపాధ్యాయ బృందం వీక్షించి వారికి బహుమతి ప్రధానోత్సవం చేశారు. ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధతో వేడుకలను పర్యవేక్షించారు.తల్లిదండ్రులు కార్యక్రమాలను ఆసక్తిగా వీక్షంచారు.సంప్రదాయ వస్త్రధారణలో విద్యార్థులు మెరిశారు.పండుగ వాతావరణం అందరినీ ఆనందంలో ముంచెత్తింది.సాంస్కృతిక విలువలను విద్యార్థులకు చేరువ చేశారు.సంక్రాంతి సంబురాలు కనీ విని ఎరుగని రీతిలో జరిగాయి.పాటలు కోడిపందాలు నిర్వహించే తీరు,డప్పుల మేళంతో, వాతావరణం మార్మోగింది.సాంప్రదాయానికి ప్రతీకగా కార్యక్రమం నిలిచింది.విద్యార్థుల్లో సాంస్కృతిక చైతన్యం పెరిగింది.మొత్తానికి ఎక్స్‌లెంట్‌లో నిర్వహించిన సంక్రాంతి వేడుకలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.








## శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్లో సంక్రాంతి సంబరాలు

**టి మీడియా,జనవరి 8,మధిర:**స్థానిక శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్లో సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటే సంబరాలు నిర్వహించబడినాయి. పాఠశాల ఆవరణ మొత్తం రంగురంగుల రంగవల్లలతో పండుగ వాతావరణం సంతరించుకున్నది. విద్యార్థినిలు సాంప్రదాయ దుస్తుల్లో పండుగ ఉత్సాహన్ని నింపారు. చిన్నారులపై భోగి పళ్ళు పోసి ఆశీర్వదించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా నిర్వహించిన రంగోలి పోటీలు, పతంగుల పోటీలు, మరియు డ్రాయింగ్ కాంపిటీషన్‌లలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ప్రతిభను కనబరిచారు.తదుపరి విజేతలకు బహుమతులు అందజేశారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ బి. అంజన బాబుడైరెక్టర్ చందు గారు, ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపల్ డి. శ్రీనివాస్ రావు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బ్రిలియంట్ స్కూల్‌లో సంక్రాంతి సంబరాలు

**టీ మీడియా,జనవరి09, సింగరేణి (కారేపల్లి):** కారేపల్లి బ్రిలియంట్ స్కూల్ లో శుక్రవారం సంక్రాంతి పండుగను ఘనంగా నిర్వహించారు. చిన్నారులు సంప్రదాయ వేషధారణలతో ఆకట్టుకున్నారు. చిన్నారులు వేసిన రంగురంగుల ముగ్గులు, విద్యార్థినులు ప్రదర్శించిన సంప్రదాయ నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈసందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ మల్లెల నాగేశ్వరరావు మాట్లాడుతూ 'మన భారతీయ సంప్రదాయాలు, సంస్కృతి, పండుగల ప్రాముఖ్యతను చిన్న వయసులోనే పిల్లలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. సంక్రాంతి వంటి పండుగలు కుటుంబ విలువలు, ఐక్యతను నేర్పుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజిమోన్, షైనీ, ఇందిర, సరోజ, నరేష్, జ్యోతి, ఉమారాణి, మౌనిక, మున్నాస్ పాల్గొన్నారు.





## సర్పంచ్, ఉప సర్పంచ్ లకు, సన్మానం

**టీ మీడియా, డిసెంబర్ 9, అశ్వాపురం, :** అశ్వాపురం మండలం, అశ్వాపురం గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన వీ డబ్ల్యు ఎస్ సి సమావేశంలో సర్పంచ్ బానోత్ సదర్ లాల్ మరియు ఉప సర్పంచ్ తుళ్లూరు ప్రకాష్ రావు లకి శాలువాతో హెల్త్ డిపార్ట్మెంట్ వారు సన్మానించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ అశ్వాపురం గ్రామపంచాయతీలో అంగన్వాడీ టీచర్ల , ఆశాలు, ఏ ఎన్ ఎం లు వారి యొక్క సేవలు అమోఘం మని ఇంకా మరింత వారి సేవలు అందించాలని, ఆశా వర్కర్లు, ఏ ఎన్ ఎం లు ప్రతిరోజు గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండాలని ప్రజల ఆరోగ్యం పట్ల బాధ్యతగా నడుచుకోవాలని, గ్రామ అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగాలని వారిని కోరారు, ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు , ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు,గ్రామపంచా సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.



## దొంగతనం కేసును చేదించిన కారేపల్లి పోలీస్..

**ముగ్గురు నిందితుల అరెస్ట్**

**నగదు, మద్యం స్వాధీనం**

**టీ మీడియా,జనవరి09, సింగరేణి (కారేపల్లి):**కారేపల్లి మండలం చీమలపాడు గ్రామంలో డిసెంబర్ 31వ తేదీ రాత్రి జరిగిన దొంగతనం కేసును కారేపల్లి పోలీసులు విజయవంతంగా ఛేదించారు. ఈ కేసులో భాగంగా శుక్రవారం ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసినట్లు కారేపల్లి ఎస్సై బైరు గోపి తెలిపారు.నిందితుల వద్ద నుంచి రూ.40,000 నగదు, సుమారు రూ.10,000 విలువైన మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. అరెస్ట్ అయిన వారిలో బానోత్ రాంబాబు, బానోత్ నాగేశ్, భుక్యా వేణు కాగా, వీరంతా చీమలపాడు గ్రామానికి చెందిన వారిగా గుర్తించారు.అరెస్ట్ అయిన నిందితులను కోర్టులో హాజరు పరచి రిమాండ్‌కు తరలించనున్నట్లు కారేపల్లి ఎస్సై బైరు.గోపి విలేకరుల సమావేశంలో తెలిపారు. కేసు దర్యాప్తులో కీలక ఆధారాలు లభించడంతో నేరాన్ని ఛేదించగలిగామని పేర్కొన్నారు.

## జిన్నింగ్ మిల్లులో

సమయంలో జిన్నింగ్ మిల్లు నందు నిల్వ ఉన్న పత్తి సిసిఐ కొనుగోలు చేసింది కాదని మిల్లు యాజమాన్యం కొనుగోలు చేసిన పత్తి అని చెప్పడంతో వారి పనితీరు తేటతెల్లమైపోతుంది.

**విచారణ అవసరమన్న అభిప్రాయం**

ఈ అగ్నిప్రమాదంపై సాంకేతికంగా, పారదర్శకంగా విచారణ జరిపితే అసలు కారణాలు వెల్లడయ్యే అవకాశం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. సంబంధిత శాఖలు సమగ్రంగా విచారిస్తే వాస్తవాలు స్పష్టమవుతాయన్న భావన వ్యక్తమవుతోంది.

**కొండంత కాలితే , అధికారులు గోరంత కాలింది అని చెప్పారు**

30 నుంచి 50 కింటాలు మధ్యలో పత్తి కాలి ఉంటుందని అక్కడే ఉన్న పలువు రైతులు బహిరంగనే చర్చించుకుంటున్నారు. కానీ అధికారులు మాత్రం ప్రమాదం అంచనా రెండు మూడు క్వింటాళ్లలోపే ఉంటుందని చెప్పటం పలు అనుమానాలకు తావు ఇస్తుంది.

# జీతాలలో కోతలు ఆపాలి

**టీ మీడియా, డిసెంబర్ 9, పాల్వంచ**

స్కూల్స్‌లో పని చేస్తున్న స్వచ్ఛ మిత్ర కార్మికులకు ఇచ్చే జీతాలలో కోతలు విధించకూడదని, స్వచ్ఛ మిత్రా కార్మికుల జీతాలు వారి అకౌంట్లో వేయాలని సీఐటియు శ్రామిక మహిళ కన్వీనర్ జిల్లా జి.పద్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్వచ్ఛ మిత్ర కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం డిఇఓ సూపరింటెడెంట్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా స్పందిస్తూ జీతాలు ఎందుకు కట్ చేసి ఇస్తున్నారో తెలుసుకొని చెపుతామణి మిగతా మీ డిమాండ్స్ ను పై అధికారుల దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. ఈ సందర్భంగా స్వచ్ఛమిత్ర నాయకురాలు నిహారిక అధ్యక్షతన జరిగిన సభలో శ్రామిక మహిళ జిల్లా కాన్వీనర్ జి.పద్మ మాట్లాడుతూ స్వచ్ఛమిత్ర కార్మికులు గత అనేక సంవత్సరాలు పనిచేస్తున్నారని మొదటగా అసలు జీతం లేకుండానే పనిచేసారని, ప్రభుత్వం ఇప్పుడు పిల్లల ప్రతిపాదికగా నెలకు 3000 జీతం ఇస్తున్నారు. ఇచ్చే ఈ జీతంలో అధికారులు 1నెలకు 500 నుండి 1500 వరకు కట్ చేసి కార్మికులకు ఇస్తున్నారని ఇలా కట్ చేయడం సరైంది కాదని అన్నారు. ఇచ్చే జీవితంలో సగం కట్ చేసి సగం కార్మికులకు ఇస్తే కార్మికులు ఎలా బతుకుతారనీ



ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఎందుకు కట్ చేస్తున్నారని కార్మికులు అడగగా స్కూలు మెయింటెనెన్స్ కోసం కట్ చేస్తున్నామని అధికారులు అనడం సరైనది కాదని అన్నారు. స్కూల్ మెయింటెనెన్స్ కోసమైతే ప్రత్యేక గ్రాండ్లు, ప్రత్యేక బడ్జెట్ కేటాయించి ఇవ్వాలి తప్ప కార్మికుల జీతాలు కట్ చేయటం ఏంటని ప్రశ్నించారు. ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పనిచేస్తున్న స్వచ్ఛమిత్ర కార్మికులకు సరైన వేతనం ఇవ్వకపోగా ఇచ్చే జీతాన్ని కట్ చేస్తూ ఆర్థిక ఇబ్బందుల గురి చేస్తున్నారని అన్నారు. ప్రతి నెలా మొదటి వారంలో జీతాలు ఇవ్వాలని పిఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని పెరిగిన ధరలకు అనుగుణంగా జీతాలు పెంచాలని, కనీస వేతనం 26000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వెంకట నరసమ్మ, సీత, రాజమణి, కుమారి, ఈస్వరమ్మ, సమ్మక్క, సుస్మిత తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్లు కార్మిక హక్కులకు ఉరితాళ్లు

- **సీఐటీయూ జాతీయ కోశాధికారి సాయిబాబు**

**టీ మీడియా,జనవరి09, అశ్వారావుపేట**

కార్మిక వ్యతిరేకమైన నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని, అవి కార్మిక హక్కులకు ఉరితాళ్ళు అని సీఐటియు జాతీయ కోశాధికారి ఎం.సాయిబాబు పేర్కొన్నారు. సీఐటీయూ మండల కార్యాలయం ప్రారంభించిన అనంతరం జరిగిన సభలో సాయిబాబు మాట్లాడారు. సంఘం పెట్టే హక్కును బ్రిటీస్ వారిపై పోరాడి 1926లో సాధించుకున్నామని, అటువంటి హక్కును లేబర్ కోడ్‌ల పేరుతో బీజేపీ తొలగించిందని అన్నారు. లేబర్ కోడ్‌లపై బిజెపి మోడీ పచ్చి అబద్ధాలను ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. లేబర్ కోడ్‌ల వల్ల ఉన్న హక్కులు పోతున్నాయి తప్ప కొత్తహక్కులు ఏవీ రావటంలేదన్నారు. కోటిమంది స్కీమ్ వర్కర్‌లను అసంఘటిత కార్మికుల సంక్షేమం గురించి ఒక మాటకూడా ప్రస్తావని లేని లేబర్ కోడ్‌ల వల్ల కలిగే ప్రయోజనం శూన్యం అని అన్నారు. పేదలకు ఉపాధి హక్కును కల్పించిన గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి జి రామ్‌జి చట్టం తెచ్చి పనులు దక్కకుండా చేస్తుందన్నారని అన్నారు. 90శాతం నిధులు బరించవలసిన కేంద్రం



తనవాటాను 60%కి తగ్గించి రాష్ట్రాలపై భారం వేస్తుందన్నారు. నిధుల కొరతను సృష్టించి పేదలకు ఉపాధి దూరం చేయటం కోసం మోడీ తెచ్చిన జి రామ్‌జి చట్టాన్ని రద్దుచేయాలని, విద్యుత్ ఉత్పత్తి, పంపిణీ, ధరల నిర్ణయం వంటి అంశాలను ప్రైవేటు కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టడం కోసం తెచ్చిన విద్యుత్ బిల్లును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. దేశవాళి విత్తనాలను తొలగించి, విదేశి కార్పోరేట్ విత్తన కంపెనీలకు లాభాలు కట్టబెట్టి వ్యవసాయరంగాన్ని నాశనం చేసే నూతన విత్తన చట్టాన్ని రద్దుచేయాలని కోరారు. ఈ డిమాండ్‌ల పరిష్కారం కోసం ఫిబ్రవరి 12న దేశవ్యాప్తంగా సమ్మె జరుగుతుందని ఈ సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బి మధు, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బ్రహ్మాచారి, ఎజె రమేష్, కోశాధికారి జి.పద్మ, జిల్లా ఆఫీస్ బేరర్స్ పిట్టల అర్జున్, నబి, ధనలక్ష్మి, బొల్లి వెంకటరాజు, సుశీల, గద్దల శ్రీను, రాజేష్, రామకృష్ణ, శారద, రాధ, నాగమణి, సత్యవతి మోరంపూడి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## క్యూలైన్లలో ఫ్యాన్లు - నిమిషాల్లోనే దర్శనం

మాస్టర్ ప్లాన్?లో ప్రత్యేకంగా వీఐపీ వరుసను పక్కాగా ఏర్పాటు చేస్తున్నారు.

**సీఎం చేతుల మీదుగా ప్రారంభోత్సవం**

ముఖ్యమంత్రి రేవంత్ ?రెడ్డి ఈ నెల 18న సాయంత్రం మేడారం వెళ్లనున్నారు. తర్వాత రోజు ఉదయం పలు అభివృద్ధి పనులను ప్రారంభిస్తారని మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, సీతక్క ఇదివరకే వివరించారు. హనుమకొండ కలెక్టరేట్?లో బుధవారం నిర్వహించిన ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధి పనుల సమీక్షకు హాజరైన మంత్రులు పలు వివరాలను వెల్లడించారు. రూ.251 కోట్లతో జాతర ఏర్పాట్లు, సమ్మక్క-సారలమ్మ గద్దెల ప్రాంగణం పునర్నిర్మాణం జరుగుతోందని, పనులు తుది దశలో ఉన్నట్లు పేర్కొన్నారు. సీఎం చేతుల మీదుగా ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు.

**మాజీ సీఎంకు ఆహ్వానం**

మేడారం సమ్మక్క - సారలమ్మ మహా జాతరకు రావాల్సిందిగా తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్?ను రాష్ట్ర ప్రభుత్వం తరఫున మంత్రులు సీతక్క, కొండా సురేఖలు గురువారం ఆహ్వానించారు. ఎర్రవెల్లిలోని తన నివాసానికి వచ్చిన మంత్రులను కేసీఆర్ ఆత్మీయంగా పలకరించారు. మంత్రులు జాతర ఆహ్వాన పత్రికను ఆయన?కు అందజేశారు. తమ ఇంటికి విచ్చేసిన మహిళా మంత్రులకు కేసీఆర్? ఆత్మీయంగా స్వాగతం పలికారు. కేసీఆర్? - శోభ దంపతులు పసుపు, కుంకుమ, తలంబ్రాలు, వస్త్రాలతో సంప్రదాయ రీతిలో మంత్రులను సత్కరించారు. వారు అందించిన విందును స్వీకరించిన మంత్రులు, పరస్పర యోగాక్షమాలు తెలుసుకుని హైదరాబాద్?కు బయలుదేరారు.

## అభివృద్ధి భవిష్యత్ తరాలకు మంచింది

సీనరేజి ట్రీట్మెంట్ ప్లాంట్లలో ఆ మురుగునీటిని శుద్ధి చేసి బయటకు విడుదల చేస్తారు, వర్షం నీటిని ఏట్లోకి మళ్లించేందుకు ప్రత్యేకంగా డ్రైనేజీ వ్యవస్థ ఉంటుందని వివరించారు. మధిర మున్సిపాలిటీలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకొని అభివృద్ధి పనులు చేసుకోవాల్సిన అవసరం ఉంది అన్నారు అభివృద్ధి పనులు జరిగితేనే మధిర పట్టణం అభివృద్ధి చెందుతుంది తద్వారా భవిష్యత్తు తరాలకు మంచి జరుగుతుందని వివరించారు.